నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

గురువారం | జూన్ 13, 2024 | www.navatelangana.com

ఉపాధి సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలి : ఏపీఓ



నవ తెలంగాణ- వంగూరు

ఉపాధి సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేసినట్లయితే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లవచ్చని ఏపీవో శివశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలో ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలలో సంవత్సరం లెక్కలు జరిగే అవకాశం ఉన్నది కావున జరిగిన పని అభివృద్ధి నాలుగు కోట్ల 25 లక్షల ఉపాధి పనులు జరిగినట్లు ప్రత్యేక బృందాలు పర్యటించడం జరుగుతుందని అన్నారు.

రైతులకు త్వరగా రైతు భరోసా అందివ్వాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న



నవతెలంగాణ - అలంపూర్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతు భరోసా హామీ మేరకు సకాలంలో రైతు భరోసా ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న డిమాండ్ చేశారు. బుధవారం ఆయన రైతులతో మాట్లాడుతూ ఎకరానికి రూ.7వేల 500 రూపాయల నగదును అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు. ప్రస్తుతం రైతులు ఖరీఫ్ పంటలను సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారని, మొక్కజొన్న, పత్తి, వరి కంది, మినుములు తదితర పంటలు పండించేందుకు, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు రైతుకు పెట్టుబడి సహాయం రైతు భరోసా అందించాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ చేసి, కొత్త రుణాలు ఇవ్వాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలపై .. చర్యలు చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార దర్శి రాజు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లాలో అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార దర్శి రాజు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్నగర్ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా వ్యాపారం చేస్తూ ఫీజుల పేర్లతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారు జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని అదేవిధంగా ఎన్నికల హామీలు విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలో పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వాన్నిబంధనలు పాటించాలని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా డిఇఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యతలు డి. రాము ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్. పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షుడు పవన్. జిల్లా నాయకులు రాజశేఖర్. సురేష్. రమేష్. రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎంపీపీ సుదర్శన్



నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని ప్రతి విద్యార్థి కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పనిచేయాలని ఎంపీపీ సుదర్శన్ , వైస్ ఎంపీపీ తిరుపతమ్మ రవిగౌడ్ అన్నారు. నూతన విద్యా సంవత్సర ప్రారంభోత్సవంను పురస్కరించుకొని మండలంలోని మసిగుండ్లపల్లి పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి అందజేశారు. గతంలో ఉన్న ప్రభుత్వం విద్య, వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి విద్యార్థిని ప్రతిరోజు ఉదయం తొందరగా తయారు చేసి పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ జీహెచ్ఎం సరస్వతి , చైర్మన్ సావిత్రి , ఉపాధ్యాయుడు ఆలూరి రాజేష్ , గ్రామస్తులు చెన్నయ్య, లాలు తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ - హన్వాడ

మండలంలోని సలోనిపల్లి ,హన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు , పాఠ్యపుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బాలరాజ్ , జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని సూ చించారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు. అందుకు అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించాలని అన్నారు. ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజునాయక్, ఏపీఎం సుదర్శన్ ప్రధానోపా ధ్యాయులు మాధవి లత, శాలిని , కృష్ణయ్య, సీఆర్పీ కుమార్ గౌడ్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత

నవతెలంగాణ - మహమ్మదాబాద్

పాఠశాలల ప్రారంభం సందర్భంగా బుధవారం మండలంలోని మొకర్లాబాద్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం పెంటయ్య మాట్లాడుతూ. ఈ విద్యా సంవత్సరంలో హాజరు శాతం పెంచి,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు.ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు పెంటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి,ఏపీసి పద్మమ్మ,ఉపాధ్యాయులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



బంగారు రుణం మాఫీ అయ్యేనా..?

- ఆశలు రేకెతిస్తున్న రుణమాఫీ
- ఏకకాలంలో రూ. 2లక్షలు బ్యాంకురుణాలు రద్దు
- డిఫాల్ట్ పేరుతో కొత్తరుణాలకు, రినవల్‌కు కొర్రీలు
- ఒక్కో గ్రామంలో రూ.10 కోట్లకు పైగా అప్పులు
- బ్యాంకులకు వెళ్లా లంటేనే జంకుతున్న రైతులు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఆగస్టు 19లోపు రుణమాఫీ చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. డిసెంబరు 9 నాటికి తీసుకున్న అప్పుల్లో రూ. 2 లక్షలు మాఫీ చేస్తామని చెప్పడంతో పాటు రైతు పాసు బుక్కుతో బంగారు రుణం తీసుకున్న వారికి సైతం రుణమాఫీ వర్తిస్తుందని వార్తలు రావడంతో రైతుల్లో సంతోషం వ్యక్త మవుతోంది. ఒక్కో గ్రామంలో దాదాపు రూ. 10 కోట్ల రుణాలు తీసుకున్నారు. అయితే బ్యాంకులో రుణం చెల్లించలేదని బ్యాంకు అధికారులు రైతులపై ఒత్తిడీ చేస్తున్నారు. దీంతో రైతులు బ్యాంకులకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. జిల్లాలో ఎక్కువ మంది రైతులు బ్యాంకులు ఇచ్చే రుణం మీద ఆదార పడి పంటలను సాగు చేస్తుంటారు. గతంలో వడ్డీ వ్యాపారస్తుల నుంచి పెట్టుబడి తెచ్చుకునేవారు. ఇప్పుడు అప్పులు ఇస్తుండటంతో ప్రయివేటు అప్పులు తగ్గాయి. రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులకు రైతులు వెళ్లే పరస్థితులు లేవు. ఒక్కో గ్రామంలో రూ. 10 కోట్లకు పైగా పంట రుణాలు తీసుకున్నారు. పంట రుణంతో పాటు బంగారు తాకట్టు పెట్టి సైతం సాగుకే వాడు కున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం పంట రుణా లతో పాటు బంగారు రుణాలు సైతం మాఫీ చేయ నున్నట్లు వార్తలు వస్తున్నాయి. బంగారు రుణంతో పాటు పంట రుణాలు మాఫీ చేస్తే... రైతులకు బారీ ఊరట లబి స్తోంది. ఇక భూమి తాకట్టు రుణాలు సైతం ఉన్నాయి. వీటిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఒక ప్రకటన రావాల్సి ఉంది.

ఖరీఫ్‌కు పెట్టుబడులు కరువు..

జిల్లాలో ఖరీఫ్ సాగు ఊపందుకఁంది. ముఖ్యంగా వాణిజ్య పంటలయిన పత్తి, మిర్చి , వేరుశన పంటలను అధికంగా సాగు చేస్తారు. ఈపంటలకు పెట్టుబడి ఎకరాకు రూ. 40 వేల నుంచి లక్ష వరకు అవుతోంది. పెట్టుబడుల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.

రుణమాఫీ చేయడం ద్వారా ..

రుణమాఫీ త్వరతగతిన అయితే తిరిగి రుణం తీసుకునే అవకాశాలు ఉంటాయి. ఖరీఫ్ సాగు ప్రారంభమై 20 రోజులు దాటింది. పంటల సాగుకు రైతులు అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగినా.. పాతవి చెల్లించకుండా తిరిగి ఇవ్వలేమని చెబుతున్నారు. కొత్త రుణాలు సైతం ఇవ్వ డం లేదు. ఇక చేసేది లేక కోత్త రుణాల కోసం రైతులుఇతర ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయి స్తున్నారు. దీంతో తిరిగి పాతకాలం సాగు చేసే గడ్డు పరస్థి తులు నెలకొన్నాయని రైతుసంఘాల నాయకులు అంటు న్నారు.

కొత్త రుణాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

జిల్లాలో సాగు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఖరీఫ్ పంటలకు పెట్టుబడులు కావాలి. బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. రుణమాఫీ అవుతుందని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఖరీఫ్ సాగుకు పెట్టుబడి కోసం ప్రభుత్వం వెంటనే రుణమాఫీ ప్రకటన చేయాలి. ముఖ్యంగా బంగారు, భూ తాకట్టుతో పాటు పంట రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకోవాలి. లేనిచో ఖరీఫ్ దిగుబడిపై తీవ్ర ప్రబావం పడుతోంది.

– వెంకట్రామరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నారాయణపేట .

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు

- ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ జిల్లాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధీనంలో ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువును ముందుకు తీసుకువెళ్తున్నామని మహబూబ్ నగర్ శాసన సభ్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ బడులు ప్రారంభమైన మొదటి రోజు మెట్టుగడ్డలోని ఎస్ ఎస్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ జీ రవి నాయక్‌తో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫామ్‌లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దూర దృష్టితో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు పేద విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అనేక సమూలమైన మార్పు లు తీసుకొస్తున్నారని తెలిపారు. విద్యారంగ చరిత్రలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠశాల బడి గంట మోహినరోజే పుస్తకాలు యూనిఫామ్ అందించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఉపాధ్యాయులకు దేశంలో ఎక్కడలేని విధంగా జీతాలు చెల్లిస్తున్నామని ఎవరికి వారు బాధ్యత తెలుసుకొని ప్రభుత్వ విద్యను ముందుకు తీసుకెళ్లేందుకు పని చేయాలని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఈ సౌకర్యాలు ఉపయో గించుకొని మీ తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చే విధంగా మంచిగా చదివి ఎంతో ఎత్తుకు ఎదగాలని తెలిపారు. కలెక్టర్ జీ. రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు.. వేసవి సెలవులలోని జిల్లాలోని 643 పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు మరమ్మతులు పూర్తి చేశామని తెలిపారు. మొదటి రోజే 90 వేల పైగా విద్యార్థులకు యూనిఫామ్ అందించడం రాష్ట్ర చరిత్రలోనే మహబూబ్‌నగర్ జిల్లా మొదటి వరుసలో ఉందన్నారు. విద్యార్థులందరూ మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ , జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ,అధ్యాపక బృందం , స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల సీట్లు పొందిన విద్యార్థులకు ఘన సన్మానం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కొండూరు, పెంట్లవెల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కొం డూరు గ్రామంలో ప్రైమరీ, హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామ పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని నినాదాలు అందిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహి ంచిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్ల పోతుల గోపాల్, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజలు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మాత్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు కొండూరు గ్రామాన్ని ఎంపిక చేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని స్పష్టంగా తెలిపారు. గురుకుల పాఠశాలలకు దీటుగా విద్యను అందించి దానికి కావలసిన మౌలిక వసతుల కల్పనకు మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి చేస్తారని, విద్యార్థులు గ్రామ పాఠశాలలోనే చేర్పించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. పదవ తరగతి పూర్తయిన గురుకుల కళాశాలలో సీట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లతో కలిసి పాఠశాలల బలోపేతానికి చేయాల్సిన అంశాలపై గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు చర్చించారు. పెంట్లవెల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశా లలను ప్రజా ప్రతినిధులు, నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లపోతుల కురుమయ్య, పలుస రవి, ఎల్ల గౌడ్, ఖలీలు, నరసింహ, మీనిగా సత్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడి ప్రమాణ స్వీకార సంబురాలు



నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ నాయకులు నారా చంద్రబాబు 4 వ,సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా కేకు కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల హాజరై మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు 4వ,సారి ముఖ్యమంత్రి పదవి చేపడుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా 28 సంవత్స రాలు ఎమ్మెల్యేగా 30 సంవత్సరాలకె మంత్రిగా 45 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం రాజకీయ జీవితమంతా సంఘర్షణలమయం 52 రోజులు జైల్లో పెట్టిన తోనకని బెనకని దేశాలి జాతీయ రాజకీ యాల్లో కూడా ఆయనది కీలక పాత్ర అంతర్జాతీయ స్థాయిలోను అపార గౌరవం 4 వ, సారి ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణం చేయడం చాలా ఆనందదాయకమైన విషయం అన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రలో సీనియర్ మోస్ట్ నేటి వరకు ఎన్నో సవాల్ మరెన్నో అడ్డంకులు ఎదురైన వెనుకడుగు వేయని ధైర్యశాలి రాజకీయ జీవితంలో ఎన్ని అడ్డంకులు వచ్చిన గెలుపే లక్ష్యంగా పథ్యరథులను ఎత్తుకు పైఎత్తులు వేసి చిత్తుగా ఓడించి అత్యధిక ప్రజాధరణతో శాసనసభకు ఎన్నికైన తెలుగుదేశం, జనసేన , బీజేపీ కూటమి అభ్యర్థు లును గెలిపించడం చాలా గొప్ప విషయమన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమికి 164 సీట్లు ఇవ్వడం దేశ చరిత్రలో మలుపురాయిగా నిలిచి పోయిందని అన్నారు. మరొకసారి జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అదే మాదిరిగా రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బాబు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తారని మాట ఇచ్చారని, అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయడం ఖాయమని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ మండల అధ్యక్షులు రాము , ఉపాధ్యక్షుడు శ్రీరామ కురుమయ్య , కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో.. ఇద్దరి తీవ్రగాయాలు

నవ తెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల పట్టణం జాతీయ రహదారి 44 బురేడిపల్లి చౌరస్తా వద్ద మంగళవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో భాను తేజ, హరిద్వార్ ఇద్దరు స్నేహితులు స్కూటీ పై వెళుతుంటే హైదరాబాదు నుంచి పాండిచ్చేరి వెళ్లే బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వారి స్కూటీని వెనకనుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు స్నేహితులకు కాళ్లు విరిగాయి. వారిని ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ స్టార్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు. భానుతేజ అన్న రాఘవేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామపంచాయతీకి చెందిన బోయ వీరమ్మ(58) అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5000లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. అలాగే మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని నందిగామ గ్రామనికి చెందిన దోనోరు జంగమ్మ(54) అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ మాజీ సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి మాజి సర్పంచ్ సేవ్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ బోయ నిలమ్మ, మాజీ వార్డు మెంబెర్ బోయ రాజు, యువసేన నాయకులు శాంతయ్య, పెద్ద వీర స్వామి, మీసాల రాజు, కుమ్మరి రాజు, మైను, రవి, రాజు, చెన్నయ్య, సురేష్, బాలరాజు, వీర స్వామి, మాజీ సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ వార్డు మెంబెర్ శ్రీనివాసులు, ఎల్లయ్య, బాల చెన్నయ్య బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి

– కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలందరికీ ఆపద్బాంధవుడు మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. బుధవారం ఊరుకొండ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మెక్కొండ బక్కమ్మ(60) వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసు కున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి.. తక్షణ సహాయం కింద రూ. 5వేల ఆర్థిక సాయం కాంగ్రెస్ నాయ కుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గోవిందు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మినారాయణ, హరీష్, శివనందు, లక్ష్మయ్య నరసింహ, సాయిలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన కీ.శే. గోల్లూరు రాఘవచారి సతీమణి గోల్లూరు సుతేజమ్మ బుధవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ తాలూకా నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాసులు గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు శ్రీకాంత్, శ్రీధర్లను, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంబడి మాజీ సర్పంచ్ చిందు వెంకటస్వామి తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు

నవతెలంగాణ - వీపనగండ్ల



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన కోసం ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేస్తుందని డీపీఎల్ఓ రఘునాథ్ రెడ్డి అన్నారు. పాఠశాలలు పున:ప్రారంభం సందర్భంగా మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు చపుస్తకాలను డీపీఎల్ఓ పంపిణీ చేశారు. పాఠశాలలో ఉచితంగా దుస్తులు, పాఠ్యపుస్తకాల తోపాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బడిబాట

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఒకటో వార్డు, ఖానాపురం గ్రామం నందు బుధవారం బడిబాట కార్యక్రమం, పాఠశాల ప్రారంభ దినంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆత్మకూరు మండల, మున్సిపాలిటీకి చెందిన ప్రజాప్రతినిదులు, అధికారులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మంచి విజయాలు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బట్టలు, పాఠ్య పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ చెన్నయ్య, కమిషనర్ నాగరాజు, ఉపాధ్యాయులు కే.సత్యనారాయణ, శ్రీనివాసులు, పాఠశాల చైర్మన్ జయమ్మ, గ్రామ పెద్దలు, చంద్రన్న గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

నవ తెలంగాణ - వీపనగండ్ల

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉపాధ్యాయులు బోధించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. పాఠశాలలు పున: ప్రారంభం సందర్భంగా మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో ఎంపీడీవో శ్రీనివాసరావు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం కోసం, వసతుల కోసం, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి కాంపౌండ్ నిర్మాణానికి రూ.6.20లక్షల త్వరలో మంజూరు చేయించి నిర్మా పనులు చేపడతామని కాంగ్రెస్ పార్టీ గ్రామ యువ నాయకులు నాయకులు కల్వరాల నరసింహ తెలిపారు.ఆయా గ్రామాల్లోని పాఠశాలలను కొబ్బరి కొమ్మలతో ముస్తాబు చేశారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, కల్వరాల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకటేష్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు కాంతమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ చిట్టెమ్మ, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు రాముడు, గిరిధర్ గౌడ్, భరత్ చారి, గోవర్ధనగిరి ఎంపీటీసీ ఈశ్వరమ్మ వెంకటస్వామి, మండల మహిళా సమైక్య కార్యదర్శి శ్యామల, పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని కంచిరావు పల్లి, రంగాపూర్, కిష్టారెడ్డిపేట, పెబ్బేర్‌లోనీ ఆరోగ్య ఉపకేంద్రాలను బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిమళ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీల టీకాలు సకాలంలో వారందరికీ టీకాలు వేయించి, టీకా సమీకరణ సక్రమంగా ఉండేటట్లు చూసుకోవలని అక్కడున్న వైద్య సిబ్బందికి తెలిపారు. ప్రతి ఆశ కార్యకర్త దగ్గర ఇమ్యునైజేషన్ డ్యూ లిస్ట్ ఉండాలి. ఎప్పటికప్పుడు ఎంసీహెచ్ కిట్టు, **uwin app**లో ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. వారి దగ్గర ఉన్న రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి జాల చంద్రయ్య, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్సులో వస్తున్న నందు భర్త మంగ్య నాయక్ మొదటి డెలివరీ, దీప్లా నాయక తండా అమరచింత మండలానికి చెందిన ఈమె ఇంటిదగ్గర నొప్పులు రావడంతో అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొస్తుండగా మార్గమధ్యలో ఖానాపూర్ స్టేజ్ దగ్గర ప్రసవం జరిగినదని తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వారిని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు అంబులెన్స్ ఈఎంటీ యశోద, పైలెట్ యుగంధర్ పేర్కొన్నారు.

పెద్ద కాలువను అండర్ డ్రైనేజీగా మార్చాలి



అమరచింత : అమరచింత మున్సిపాలిటీలోని పెద్ద చెరువు కాలువను అండర్ డ్రైనేజీగా మార్చాలని డిమాండ్ చేస్తూ 4, 9 వార్డుల కాలనీవాసులు పురపాలక కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం సమర్పిస్తూ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఒకటవ వార్డు జామ మసీదు, తహసిల్దార్ కార్యాలయ వెనుక భాగం నుంచి ఉన్న పెద్ద చెరువు కాలువ పట్టణ నడిబొడ్డున ఉండి మురుగు కాలువగా మారిపోయిందని కాలనీవాసులు పేర్కొన్నారు. అనేక ఏళ్లుగా పెద్దకాలువ మురుగు నీటితో నిండుకొని దుర్గంధంగా మారిపోయిందని కాలనీవాసులు ఆందోళన చెందారు. అనేకసార్లు అధికారులకు ఆ కాలువను అండర్ డ్రైనేజీగా మార్చాలని విన్నవించిన లాభం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. తహసిల్దార్ కార్యాలయ వెనుక భాగం నుంచి మోసట్ల, మాలగేరి వరకు ఆ పెద్ద చెరువు కాలువను అండర్ డ్రైనేజీగా మార్చాలని కాలనీవాసులు కే.రాజన్న, ఎస్.నారాయణ, ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. పెద్ద కాలువ చుట్టుపక్కల ప్రాంతాల కాలనీవాసులకు ఆ కాలువ నుంచి అనేక ఇబ్బందులు కలుగుతున్నావని వారు ఆందోళన చెందారు. మురుగునీటితో నిండుకొని దోమల బెడద వల్ల కాలనీవాసులకు అనేక రోగాల బాధలకు గురవుతున్నారని ఆందోళన చెందారు. తక్షణమే ఆ పెద్ద కాలువను అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహేందర్ జీ, రామచంద్ర జీ, కుమ్మరి శ్రీనివాసులు, బాలకృష్ణ, నాగప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఆవిష్కరణ

వీపనగండ్ల : మండల పరిధిలోని సంపత్రాపల్లి గ్రామంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ జెండాను టీడీపీ నాయకులు మీసాల చిన్న నరసింహ ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలోని బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా గ్రామంలో కార్యకర్తలతో పార్టీ జెండా ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జనార్దన్ రెడ్డి, ఒరే గోపాల్, ఒరే బీరయ్య పరుష రాముడు, రామచంద్రయ్య బీజేపీ నాయకులు లక్ష్మయ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు

నవతెంగాణ - వనపర్తి

గోపాల్‌పేట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ప్రస్తుత పంచాయతీ సెక్రెటరీ బాలరాజు, ఒకప్పటి పంచాయతీ సెక్రెటరీ హుస్సేనయ్య, పంచాయతీ రాజ్ ఏఈకి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోపాల్‌పేట గ్రామ పంచాయతీలో అనుమతి లేని పనులకు ఎక్కువ మొత్తంలో యంబి నమోదు చేసి నిధులు దుర్వినియోగ చేశారని మాజీ ఉప సర్పంచి యాపచెట్టు శివ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ డివిజనల్ పంచాయతీ సెక్రటరీనీ సమగ్ర విచారణ అధికారిగా నియమించారు. సమగ్ర విచారణ అనంతరం మాజీ సర్పంచి శ్రీనివాసులుతో పాటు ప్రస్తుత పంచాయతీ సెక్రటరీ, అప్పటి పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీరుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారని తెలిపారు.

ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి



- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- విద్యా రంగం బలోపేతానికి సీఎం కృషి : ఎమ్మెల్యే మేఘా రెడ్డి
- కలెక్టర్ల పర్యవేక్షణతోనే పాఠశాలల్లో మెరుగైన విద్య : జడ్పీ చైర్మన్

నవతెలంగాణ - వనపర్తి

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నంతంగా రాణించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకాంక్షించారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజన వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డితో కలిసి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో కలిసి హాజరయ్యారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సరస్వతీ పూజ నిర్వహించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడమే కాకుండా, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని.. కాబట్టి అందరూ బాగా చదువుకొని భవిష్యత్‌లో గొప్పగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులతో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోంది, కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని చెప్పారు.బడి బయట పిల్లలు ఎవరూ ఉండొద్దని, అలాంటి వారిని గుర్తించి బడిలో చేర్పించాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు నాలెడ్జి, నైపుణ్యం, వ్యక్తిగత వికాసం ఈ మూడింటిపై దృష్టి సారించాలన్నారు. ఒక అమ్మాయి చదువు ఇంటికి వెలుగు అని, నేడు అన్ని రంగాల్లో బాలికలు ముందున్నారని చెప్పారు.

విద్యా రంగం బలోపేతానికి సీఎం కృషి : ఎమ్మెల్యే మేఘా రెడ్డి

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నట్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. బడిబాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్, పాఠ్య పుస్తకాల, ఏకరూప దుస్తులు ఉచితంగా



పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి పిల్లలందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని, ఎల్లవేళలా సహకారం ఉంటుందని తెలిపారు.

కలెక్టర్ల పర్యవేక్షణతోనే పాఠశాలల్లో మెరుగైన విద్య : జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి

పిల్లలు పౌష్టికహారం తీసుకుని చక్కగా చదువుకోవాలని జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే బాగా చదువుకోవాలని, ఈ వయసు మళ్ళీ తిరిగి రాదని సూచించారు. విద్యా రంగంపై కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని చెప్పారు. ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. పిల్లలు గొప్పగా ఎదిగి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాతో సత్కరించారు. అంతకు ముందు కలెక్టర్ తాడిపర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ పద్మావతి, మున్సిపల్ కమీషనర్, ఎంపీపీ కిచ్చారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, తహసీల్దార్, ప్రిన్సిపాల్ ఉమాదేవి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





నాణ్యమైన విద్య బోధనకు ప్రభుత్వం కృషి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి
- పాఠశాల పున: ప్రారంభం వేడుకలకు హాజరు

నవతెలంగాణ - వనపర్తి



పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా విద్యార్థులు అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు వెళ్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జీ.చిన్నారెడ్డి అన్నారు. బుధవారం నుండి పునఃప్రారంభమైన విద్యాలయాల్లో పండగ వాతావరణం కల్పించే విధంగా మామిడి తోరణాలు, కొబ్బరి మాటలతో కళకళలాడుతుండగా విద్యార్థులు నూతనోత్సాహంతో బడిలో అడుగులు పెట్టారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం వనపర్తి జిల్లా అంతటా వేడుకగా ప్రారంభం కాగా గోపాల్‌పేట మండలంలోని జయన్న తిర్మలాపూర్, మున్ననూర్, తాడిపర్తి, గోపాల్ పేట ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా.జీ.చిన్నా రెడ్డి తాను పుట్టి పెరిగిన ఊరు జయన్న తిర్మలాపూర్ కావడంతో ప్రభుత్వ ప్రాథమికొన్నత పాశాశాల తిర్మలాపూర్‌కు మొదట హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాస్త ఆర్థిక స్థోమత ఉన్నవారు తమ పిల్లలను ఆంగ్లమాధ్యమంలో కాన్వెంట్ పాఠశాలల్లో చదివిస్తారని, పేద కుటుంబం వారు మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా వాటిలో సైతం క్రమంగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతూ, అన్ని మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలలకు కల్పించి కార్పొరేట్ స్థాయి విద్యను పేద పిల్లలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత 10 సంవత్సరాల్లో విద్యాలయాల్లో సరైన వసతులు, ఉపాద్యాయులు లేక నిర్లక్ష్యానికి గురి అయ్యిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతులు కల్పించి మునుపెన్నడూ లేని విధంగా పాఠశాలల పునఃప్రారంభం అయ్యే నాటికే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. మరి కొన్ని రోజుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా ప్రణాళికలు చేస్తుందన్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహించి 11వేల ఉపాధ్యాయులను నియమించనున్నట్లు తెలిపారు. తీర్మలాపూర్లో ప్రస్తుతం ఉన్న పాఠశాలకు అదనంగా మరో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం చేయిస్తానని, కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. తిర్మలాపూర్ గ్రామంలో ఒక పెద్ద కార్పొరేట్ స్థాయి పాఠశాలను నిర్మించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపడతామని తెలిపారు. గ్రామంలో మరో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందజేసారు. పిల్లలు బాగా చదువుకోవాలని, దాదాపు మూడు పూటలు భోజనం పాఠశాలలోనే అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నందున అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే పేర్లు నమోదు చేయించుకొని నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు. పాఠశాలకు మొదటి రోజు హాజరైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కౌరవుల అందరిపేరు సునాయాసంగా చెప్పిన 4వ తరగతి విద్యార్థిని నయోమీ తిర్మలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న నాయోమీ విద్యార్థిని కౌరవుల 100 మంది పేర్లను గుక్కతిప్పుకోకుండ సునాయాసంగా చెప్పి అందరినీ ఆశ్చర్య పరిచింది. వందమంది పేర్లు ఏకధాటిగా చెప్పెడడంతో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు విద్యార్థిని నయొమీని శాలువాతో సత్కరించారు.



అనంతరం మున్ననుర్, తాడిపార్తి, గోపాల్ పేట పాఠశాలల్లో పర్యటించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను అందజేసారు. అదేవిధంగా మున్ననూరు ప్రాథమికోన్నత పాఠశాలలో సైతం అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తిర్మలాపూర్ లో స్కూల్ డే ఘనంగా నిర్వహించారని కొనియాడారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డీఈ, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, గోపాల్ పేట ఎంపీడీఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్, మున్నానుర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేందర్, ఇతర ఉపాద్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికై అధిక నిధులు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- ఉన్నతమైన విద్యను అభ్యసించాలి
- పాఠ్య పుస్తకాలలో మాజీ సీఎం పేరు ముద్రణపై ఎమ్మెల్యే ఆగ్రహం

నవతెలంగాణ-అమరచింత

ప్రైయివేట్, కార్పొరేట్ పాఠశాలల ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమమైన ఉత్తీర్ణతను సాధిస్తున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సంతోషాన్ని వ్యక్తం చేశారు. బుధవారం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో అమరచింత మున్సిపాలిటీలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనను అందిస్తూ ట్రైనింగ్ ఉపాధ్యాయులచే విద్యా బోధన అందిస్తున్నారని అన్నారు. విద్యాభివృద్ధికై అధిక నిధులను కేటాయించి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతుందన్నారు. గత ప్రభుత్వంలో విద్యకు సరియైన నిధు లను కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఆరోపించారు. మక్తల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై ఎమ్మెల్యే నిధుల నుంచి 30శాతం నిధులను విద్యకు కేటాయింపు చేస్తానని వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాష్ట్రంలో 10/10 మార్కులను సాధించి ప్రైవేటు దీటుగా ఉన్నతమైన ఉత్తీర్ణతను సాధిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పాఠశాలలు ప్రారంభమైన మూడు నెలలు గడిచినా కూడా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను గాని, దుస్తుల గాని పంపిణీ చేసే విధానంను అలసత్వం వహించేవారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టిని పెట్టి అభివృద్ధి చేయుటకు కృషి జరుగుతున్నదని తెలిపారు. విద్యా ర్థులకు పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలలో మాజీ సీఎం చంద్రశేఖరరావు పేరు, మాజీ విద్యాశాఖ మంత్రి పేరు ముద్రించడం పట్ల అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ చాంద్‌పాషా, ఎంఈఓ భాస్కర్ సింగ్, ప్రధానోపాధ్యాయులు బలరాముడు, జడ్పీటీసీ మార్కా సరోజ, పురపాలక చైర్పర్సన్ మంగమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ

నవతెలంగాణ - పెబ్బేర్



రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వేసవి సెలవుల అనంతరం పాఠశాలలో పునః ప్రారంభం నేపథ్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా పెబ్బేరు పురపాలక పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో అధికారంగా మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన నూతన తాగునీటి కుళాయిలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ సురేష్, రూరల్ స్పెషల్ ఆఫీసర్ నాగేంద్రం, ఎంపీఈఓ రవీందర్, ఎంఈఓ జయారాములు, ఏఈ రమేష్ నాయుడు, కౌన్సిలర్లు మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, గోపిబాబు, సిద్ధి సురేష్, రాములు, బిష్మా, ప్రభుత్వ అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో యూనిఫామ్ పంపిణీ చేసిన ఎంపీపీ

ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని కంచిరావుపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాములను ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండ రామిరెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బృందం పరిధిలోని గోవర్ధనగిరి జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా మాట్లాడుతూ పాఠశాలలు పునర్ ప్రారంభం సందర్భంగా పుస్తకాలు, దుస్తులు ప్రభుత్వం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టు, పీఈటీ పోస్ట్ ఖాళీగా ఉన్నాయన్నారు. లైబ్రరీ భవనం నిర్మాణం చేయాలన్నారు. విద్యార్థులకు ఆటస్థలం సరిగా లేదన్నారు. ప్రాథమిక పాఠశాలకు అనుసరించి గ్రామీణ క్రీడా ప్రాంగణం క్రింద స్థలం ఉన్న ఈ ప్రాథమిక పాఠశాల అది సమీపంలోనే ఉర చెరువు ఉండడం, ఆటస్థలం పది అడుగుల ఎత్తులో చిన్నపిల్లలు పాముకాట్లకు గాని, ఎత్తు ప్రాంతం నుంచి విద్యార్థులు క్రింద పడే అవకాశమన్నారు. ప్రహరీ గోడ, లేదని స్వీపర్ పోస్టు ఖాళీగా ఉందని ఖాళీగా ఉందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలు సరిపోవడంలేదని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వెయ్యి రూపాయలుతో కలిపి మూడు వేలకు పెంచి చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం రూ.2000 నుంచి రూ.3000కు పెంచి మొత్తం నెలకు రూ.6000 గౌరవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో 10శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



ప్రణీతకు నీట్‌లో ఆల్ ఇండియా 112వ ర్యాంక్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

నల్లమల ప్రాంతంలో గల కొల్లాపూర్ మండల పరిధిలోగల మారుమూల ప్రాంతమైన ముక్కిడిగుండం గ్రామానికి చెందిన వర్తే రమణి, గోపాల్ గార్ల కూతురు ప్రణీతకు ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా 112వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా వారిని గిరిజన నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ జడ్పీటీసీ హనుమంత్ నాయక్, తిరుపతి నాయక్, గోవింద్ నాయక్, శంకర్ నాయక్, గోపాల్ నాయక్, శ్రీరామ్ నాయక్, చందు నాయక్, దశరథం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మల్లు రవికి సన్మానం

నవతెలంగాణ - వంగూరు



పార్లమెంట్ ఎన్నికలు జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిచిన మొదటిసారిగా వంగూరు మండలానికి రావడంతో వంగూరు మండల అధ్యక్షులు పండిత్రావు ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వంగూరు మండలం వెనుకబడిన ప్రాంతం కావున ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధిలో ముందంజలో ఉంచడంతోపాటు వంగూరు మండలానికి ఒక బ్యాంకును మంజూరు చేయాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు.

'ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపర్చాలి'

నవ తెలంగాణ-బిజినేపల్లి



విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలి. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాం, పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలను తీసుకుంటున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేద, మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా అమలుపర్చడం లేదు. అమలుపర్చని పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రయివేటు స్కూల్లో ఫీజుల మీద దృష్టి పెట్టాలని అధికారులకు, అలాగే స్కూళ్లలో అధిక ఫీజుల నియంత్రించాలని విద్యాధికారులను మాజీ సైనికుడు దుగ్యాని వెంకటేష్ కోరారు.

ఫర్టిలైజర్ షాపులో తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని విత్తన దుకాణాలు ఎరువుల దుకాణాలు తనిఖీలు నిర్వహించడం జరిగింది. శ్రీ వెంకట సాయి ఏజెన్సీస్ వడ్డేమాన్, శ్రీ వీరభద్ర వడ్డేమాన్, మల్లికార్జున సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ బిజినాపల్లి, వాసవి ఏజెన్సీస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బిజినపల్లి- పత్తి, మొక్కజొన్న ,వరి మరియు జనుము విత్తనాలను సేకరించి నాణ్యత పరిశీల కొరకు మలక్పేట్ ల్యాబ్ మరియు జడ్చర్ల ల్యాబ్ పంపించడం జరిగింది. అదేవిధంగా యూరియా అమోనియం పాస్ఫేట్ సల్ఫేట్ ఎరువులను సేకరించి నాణ్యత పరిశీలన కొరకు మలక్పేట్ ల్యాబ్ కు పంపించడం జరిగింది.

అమ్మాయి భవిష్యత్తుకు బాటలు వేయాలి

- తెలంగాణ వ్య.కా.సం. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ

నవతెలంగాణ-కందనూలు



అమ్మాయి భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.నరసింహ అన్నారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించబడలేదని చెప్పడానికి కోడేరు మండల కేంద్రానికి చెందిన బోయ బాలమణి తండ్రి బాలయ్య అనే బాల కార్మికురాలే నిదర్శనమన్నారు. బడిబాట కార్య క్రమంలో కూడా అమ్మాయిని విముక్తి చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అమ్మాయిని బడిలో చేర్పిం చి అమ్మాయి భవిష్యత్తుకు బాటలు వేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రతి షాపు ఓనర్ లైసెన్స్ కలిగి ఉండాలి

- ఫుడ్ సేఫ్టి ఇన్‌స్పెక్టర్ మనోజ్

నవతెలంగాణ-కందనూలు



ఆహార పదార్థాలు అమ్మే ప్రతి షాపు ఓనర్ లైసెన్స్ కలిగి ఉండాలని ఫుడ్ సేఫ్టి ఇన్‌స్పెక్టర్ మనోజ్ షాపుల యజమానులకు సూచించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల బుధవారం హిమాల య రెస్టారెంట్, చిల్లి రెస్టారెంట్, బర్గర్ కింగ్ బేకరిలను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ తనిఖీ చేశారు. అనుమానం ఉన్న పలు శాంపిల్స్‌ను సేకరించి నాచారం ల్యాబ్‌కు పంపించినట్లు వెల్లడి శుభ్రత లేకుండా ఎక్స్పైరీ డేట్ పూర్తయిన తిను బండారాలను విక్రయించినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వంట చేసేవారికి రూ.50వేల అందజేత



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసే వంట వారికి వంట వస్తువుల కోసం డబ్బులు లేక ఆగిపోయిందని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలపగా గ్రామ యువకుడు, కాంగ్రెస్ నాయకులు కవి, గాయకుడు డాక్టర్ గాదరి చంద్రశేఖర్ బుధవారం వంట ఖర్చుల నిమిత్తం రూ.50వేలు వంట చేసేవారికి అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి గ్రామంలోని రెండు పాఠశాలలో వంట చేసేవారు ముందుకు రాక మధ్యాహ్నం భోజనం ఆగిపోయిందని వంట చేసేవారికి సరైన సమయంలో ప్రభుత్వం నుంచి డబ్బులు రానందున స్వయాన కూరగాయలు, పప్పు తదితర వస్తువులు తేవడానికి డబ్బులు లేవని ఎవరూ ముందుకు రానందున ఆగిపోయిందని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలుపగా ఆయన వెంటనే స్పందించి గ్రామంలోని ముగ్గురిని మాట్లాడి వారి డబ్బులు వచ్చేంతవరకు వంటలు చేసేందుకు ఖర్చు అయ్యే డబ్బుల నిమిత్తం రూ.50వేలు అందజేశారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ నుంచి వచ్చిన ఉచిత పాఠ్యపుస్తకాలను ఏకరూప దుస్తులను అమ్మ పాఠశాల చైర్మన్ గాదరి లింగమ్మ, ప్రధానోపాధ్యాయులు కవిగాయకుడు డాక్టర్ గాదరి చంద్రశేఖర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.చిన్న నరసింహ, పి.తిరుపతయ్య, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
గురువారం | జూన్ 13, 2024 | www.navatelangana.com

బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు లక్కీడ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక

- జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

నవతెలంగాణ-కందనూలు



జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు బుధవారం ఉదయం 11గంటలకు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన లక్కీ డ్రాలో విద్యార్థులను ఎంపిక చేసినట్లు అదనపు కలెక్టర్ సీతారామారావు తెలిపారు. 2024-25 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద డే స్కాలర్స్, రెసిడెన్సియల్ పాఠశాలల్లో 1వ తరగ తిలో డే స్కాలర్స్‌గా ప్రవేశం కోసం, 5 తరగతిలో రెసిడెన్సియల్ స్కూల్‌లో ప్రవేశం కోసం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఎంపిక చేశారు. ఇదివరకే ఆయా పాఠశాలలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. ఒకటో తరగతిలో 88 సీట్లు, ఐదో తరగతిలో 90 సీట్లను లక్కీ డ్రా ద్వారా భర్తీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అధికారి రామ్‌లాల్, ఏఎస్ డబ్ల్యూ అధికారి సుదర్శన్, సూపరిండెంట్ రాంజీ, కవిత, వివిధ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎంపీ డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ - వంగూరు

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. పాఠశాలలు తెరవడంతో బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారు. కావున మీ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో ఇంటర్ చదివి ఫెయిల్ అయిన ఉపాధ్యాయులు ఉండడంతో ఫీజులు ఎక్కువగా వసూలు చేసి విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటాలు ఆడుతున్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎదిగిన వారేనని అన్నారు. అనంతరం మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని ఉద్దేశంతో న్యాక్ ఫౌండేషన్ డైరెక్టర్ మేకల రాజిరెడ్డి ఆధ్వర్యంలో గత మూడు నెలల నుండి కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి 40 మందికి గాను సర్టిఫికెట్‌తో ఉచితంగా కుట్టు మిషన్ కూడా కలెక్టర్, ఎంపీ అందజేశారు. ఈ స్కీమ్ భవన నిర్మాణ లేబర్ యొక్క కుటుంబానికి సంబంధించిన ఎవరైనా మహిళలు కోడళ్ళు కూతుర్లు లేబర్ కార్డు ఉంటే ఈ శిక్షణతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలదని తెలిపారు. లేబర్ కార్డు ఉన్నవారికి చాలా సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సోదరుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ బీమమ్మ, జడ్పీటీసీ కేవీయస్ రెడ్డి, డీఈఓ.





గోవిందరాజు, ఆర్డీవో శ్రీను, తహసిల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయ భాస్కర్, ఎంఈఓ శంకర్ నాయక్, స్పెషల్ ఆఫీసర్ తనుజ రాజు, కృష్ణారెడ్డి, సురేందర్ రెడ్డి, వేమారెడ్డి, బొజ్జ కృష్ణారెడ్డి, లాలు యాదవ్, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : ప్రభుత్వ పాఠశాల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండనాగుల పాఠశాలలో ఏర్పాటు చేసిన దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలం కొండనాగుల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అందజేసి తెలంగాణ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగా ముందు తెలంగాణ చరిత్రలోనే నిలిచిపోయే విధంగా పాఠశాల ప్రారంభమైన మొదటి రోజునే స్కూల్ డ్రస్సులు పాఠ్యపుస్తకాలు రావడం అందుకు నిదర్శనమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంఈఓ రామారావు, హెడ్ మాస్టర్ విష్ణుమూర్తి, ఎంపీడీఓ భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అమృత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి రావు, మాజీ సింగల్ చైర్మన్ చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, ఉపాధ్యక్షుడు మాషణ, ప్రధాన కార్యదర్శి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, భిచన్న, మోహన్ రెడ్డి, జగన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి సాయి, విద్యార్థి విద్యార్థినిలు, పాల్గొన్నారు.

విద్య ద్వారానే బాల కార్మిక వ్యవస్థ నశిస్తుంది

- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ జి.సబిత

నవతెలంగాణ-కందనూలు

విద్య ద్వారానే బాల కార్మిక వ్యవస్థ నశిస్తుందని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ సెక్రెటరీ జి.సబిత అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ నాగర్‌కర్నూల్ వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర)లో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 14ఏండ్లు వచ్చే వరకు బాలలతో శారీరకంగా ఎలాంటి పనులు చేయించరాదనీ, అలా చేయించినట్లయితే చట్ట ప్రకారం. నేరం చేసినవారు అవుతారనీ, వివరించారు. చిన్నారులు చదువుకున్నట్లు అయితే మంచి బంగారు భవిష్యత్తు, ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. 6 నుండి 14ఏండ్ల బాలబాలికలందరిని పాఠశాలలో చేర్పించాలనీ సూచించారు. పాఠశాలలో చదివే విద్యార్థులు ఉపాధ్యాయుడు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలనీ, తద్వారా జ్ఞాన అవగాహన ఏర్పడుతుందని సూచించారు. బాల బాలికలందరూ సెల్‌ఫోన్లను తమ చదువుకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని కోరారు. సమాజంలో విద్యకు దూరంగా



ఉన్న చిన్నారులు వెట్టి చాకిరికి, హింసకు గురవుతున్నారని, కావున ప్రతి చిన్నారిని స్కూల్లో చేర్పించి సమాజానికి అవసరం అయ్యే విధంగా తీర్చిదిద్దా లని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధాయురాలు లత, న్యాయవాదులు మధుసూదన్ రావు, సత్యనారాయణ, శ్యాంప్రసాద్ రావు, రామచందర్, శ్రీరామ్ ఆర్య, పవన్ సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పునుంతల : మండలంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్ మాట్లాడుతూ 18ఏండ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలబాలికలు అందరూ కూడా పనుల్లో చేరకుండా పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుకోవాలని పిలుపునిచ్చారు. చదువు ద్వారానే జ్ఞానం, నైతిక విలువలు పొంది ఉత్తమ పౌరులుగా బాలలు తీర్చిదిద్దబడుతారు. కాబట్టి బడి ఈడు పిల్లలు అందరూ బడిలో చేరేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం పాఠ్య పుస్తకాలు బడి పిల్లలకు అందజేశారు.



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-కొల్లాపూర్

కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపకల్పన చేస్తున్నారని కొల్లాపూర్ పురపాలక సంఘం చైర్మన్ మేకల రమ్య నాగరాజు అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యను పెంపొందించిందికై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గాంధీ హైస్కూల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య నాగరాజు, డాక్టర్ హిమ కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కొల్లాపూర్ నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులను ఏర్పాటు చేస్తుందన్నారు. అనంతరం గాంధీ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం మున్సిపల్ చైర్మన్ రమ్య నాగరాజుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గాంధీ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ కరెంటు బిల్లులు

- మాఫీ చేసి ఉచిత కరెంటు అందించాలి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ - తెలకపల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలందరికీ కరెంటు బిల్లులు మాఫీ చేసి ఉచిత కరెంటు అందచేయాలని సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని చైతన్య భారతి పాఠశాలలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అన్ని చోట్ల అమలు కావడం లేదన్నారు. అర్హులైన నిరుపేదలకు జీరో బిల్లులు ఇవ్వకుండా అధిక మొత్తంలో బిల్లులు వేయడం వలన పేద ప్రజలు అధిక బిల్లులు కట్టలేక నాన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న నిరుపేదలకు జీరో బిల్లు రావడంలేదని విద్యుత్ అధికారులను అడగగా ఆన్‌లైన్‌లోనే సమస్యల వలన జీరో బిల్లు రావట్లేదని ప్రభుత్వమే ఇవ్వాలని అంటున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోనే ఉచిత విద్యుత్తు అమలు కాకపోవడం శోచనీయమన్నారు. ఆన్‌లైన్ సమస్యలు సవరించి విద్యుత్ అధికారులకు సరైన సూచనలు ఇచ్చి నిరుపేదలందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో మండల కేంద్రంలోని విద్యుత్ ఏఈ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో భూ పోరాటాలు, ఇండ్ల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ గౌడ్ మండల కమిటీ సభ్యులు రామకృష్ణ జగదీష్ బాబు కొంగరి కాశన్న గోరటి కాశన్న తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ అవిశ్వాసం తీర్మానంలో చేతులు మారిన లక్షల రూపాయలు..?



నవతెలంగాణ-అచ్చంపేట

2021లో జరిగిన మున్సి పల్ ఎన్నికలలో 20 వార్డులకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు 13 మంది గెలుపొందారు. 6 మంది కాంగ్రె స్ కౌన్సిలర్లు గెలుపొందారు. ఒక్కరు బీజేపీ కౌన్సిలర్‌గా గెలు పొందారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ నరసింహ గౌడ్ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. స్థానికంగా కాంగ్రెస్ పార్టీ నుండి వంశీకృష్ణ ఎమ్మెల్యే గెలుపొందారు. దీంతో మున్సిపల్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడానికి అనేక ప్రయ త్నాలు చేశారు. 16 మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే ఓటుతో మొత్తం అవిశ్వాసానికి 17 ఓట్లు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లకు లక్షల రూపాయలు చేతులు మారినట్లు పట్టణంలో చర్చ బలంగా జరుగుతుంది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేసిన అవినీతి అక్రమా లు బహిర్గతం కాకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పెట్టిన అవిశ్వాసానికి సహ కరించినట్లు చర్చ జరుగుతుంది. ప్రజాస్వామ్యపద్ధంగా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి అమ్ముకోవడం పట్ల పట్టణ ప్రజలు పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. కొందరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు రూ.5లక్షలు తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినట్లు చర్చ జరుగుతుంది. బుధవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మానం సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు నెగ్గారు. త్వరలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగనుంది.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యపై సీఎంతో మాట్లాడతా..

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి

మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ అంశంపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. గతంలో లక్కీ డీప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు కేటాయించకపోవడంతో బాధితులు గత కొంతకాలంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు అక్కడికి చేరుకుని స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడారు. గత ఆరు నెలలుగా ఇండ్లు కేటాయించకుండా అధికారులు ఇబ్బందుల గురి చేస్తున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి విద్యుత్ సరఫరా, నేటి సరఫరా రావడంలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మరికొంత మైనర్ రిపేరు ఉందని ఆయన తెలిపారు. ఈ సమస్యను పూర్తయిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వ్యవహారం పెండింగ్‌లో ఉందని ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని ఎస్సీ కాంప్లెక్స్ భవనాన్ని ఆయన పరిశీలించారు. వెంటనే పనులు పూర్తిచేసి అర్హులైన వారికి దుకాణాలను కేటాయించే విధంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే వెంట నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



మిషన్ భగీరథ ట్యాప్ కనెక్షన్ పూర్తి చేయాలి

- ఎంపీడీవో కృష్ణయ్య

నవతెలంగాణ - తెలకపల్లి

మిషన్ భగీరథ ట్యాప్ కనెక్షన్ సర్వేలో భాగంగా లబ్ధిదారుల వివరాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరారం, నడిగడ్డ, తాళ్ళపల్లి, కార్వాంగా తదితర గ్రామాలలో నమోదు ప్రక్రియను పరిశీలించారు అదేవిధంగా మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పూర్తి చేసిన పనులను పరిశీలించారు, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు తాళ్లపల్లి గ్రామంలో క్రమం తప్పకుండ పారిశుధ్య పనులకు రావాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు నడిగడ్డ, తాళ్లపల్లి నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

- కాంగ్రెస్ పార్టీకి కైవసం కానున్న మున్సిపల్ చైర్మన్ పీఠం

నవతెలంగాణ-అచ్చంపేట

అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన కాంగ్రెస్ కౌన్సిలర్లు త్వరలో కాంగ్రెస్ పార్టీకి కైవసంకానున్న మున్సిపల్ చైర్మన్ పీఠం. ఎమ్మెల్యేతో పాటు 16 మంది కౌన్సిలర్ల ఓటుకు ఓటు వేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పట్టణంలో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు . అచ్చంపేట పురపాలక సంఘం బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్‌పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓట్లు పడ్డాయని పురపాలిక పోస్టింగ్ అధికారిని, అచ్చంపేట ఆర్డీఓ కే.మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం ఉదయం 11గంటలకు అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ ఒంటెద్దు పోకడ, ఏకపక్ష నిర్ణయాలపై నిర్వహించిన అవిశ్వాస తీర్మానంలో 16 మంది కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అవిశ్వాసానికి ఓటు వేశారని తెలిపారు. అచ్చంపేట పురపాలక సంఘంలో మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా 16మంది అవిశ్వాసానికి ఓటు వేశారని



తెలిపారు. నలుగురు కౌన్సిలర్లు మాత్రం అవిశ్వాసానికి ఓటు వేసేందుకు దూరంగా ఉన్నారని తెలిపారు. అవిశ్వాసపు ఫలితాలను కలెక్టర్‌కు నివేదించి, తదుపరి ఉత్తర్వుల మేరకు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీఓ మాధవి తెలిపారు. తదుపరి జరగనున్న చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గార్లపాటి శ్రీనివాసులుకు చైర్మన్ పదవి వరిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
గురువారం | జూన్ 13, 2024 | www.navatelangana.com

పవన్ కళ్యాణ్ అభిమానుల సంబురాలు

నవ తెలంగాణ - నారాయణపేట



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జనసేన పార్టీ నుంచి పిఠాపురం ఎంఎల్ఏ గా గెలిచి ప్రమాణ స్వీకారం సందర్భంగా తెలంగాణ మెగా అభిమానులు జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో పవన్ కళ్యాణ్ అభిమానులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబు రాలు చేసుకున్నారు. మెగా అభిమానులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుని పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు.

నీటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ - మరికల్



మరికల్ మండల పరిధిలోని ఎగ్లెస్పూర్ గ్రామంలో విద్యార్థి నీట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాదాసి కురువ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన మాదాసి కురువ బండారి మల్లేష్ కుమార్తె అక్షయ 468 మార్కులు సాధించడంతో విద్యార్థినిని అభినందించి, స్వీట్ తినిపించి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ జిల్లా నాయకులు కే నాగరాజు, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య, సత్యం, జనార్ధన్ గజలప్ప రాజప్ప, మాదాసి కురువ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష : ఎస్పీ

- రూ.10 వేల రూ జరిమాన



నవతెలంగాణ - నారాయణపేట

హత్యా నేరం రుజువైనందున నేరస్తులు ఇద్దరికీ యావజ్జీవ కారాగార శిక్షతోపాటు 10 వేల రూ. చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ బుధవారం తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. కోస్గి మండలంలోని బల్భీన్ పల్లి గ్రామానికి చెందిన మృతుని అన్న దండు సత్యప్ప తేది:23.04.2022 న ఫిర్యాదు మేరకు.. తమ్ముడైన దండు రాజు తండ్రి కాశప్ప వయస్సు (30)సంవత్సరాలు తేదీ: 21.4.2022 రోజు రాత్రి ఊరిలో వీధి నాటకం ఆడుతుండగా తేదీ:22.4.2022 రోజున తెల్లవారుజామున అందాజా 4 గంటల సమయంలో వీధి నాటకం దగ్గర నుంచి ఇంటికి వెళ న్నానని చెప్పి వెళ్లడం జరిగింది. ఆ తర్వాత ఉదయం అందాజ 6 గంటల సమయంలో తన తమ్ముడు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి పొలంలో గల పంప్ హౌస్ దగ్గర ఉండగా వారి కులస్తులైన బురుజుకాడ అంజిలమ్మ భర్త నరసింహులు మరియు ఆమె అత్త బిరుజుకాడ గోవిందమ్మ భర్త నర్సప్ప అనే ఇద్దరు మహిళలు దండు రాజుని కట్టెలతో కొట్టుచుండగా మృతుని అన్న అక్కడికి వెళ్లి ఎందుకు కొట్టుతున్నారని అడగగా వారు మీ త మ్ముడు మా ఇంటికి వచ్చి తలుపులు ఊడదీసి ఇంట్లో పడుకున్న మ అమ్మాయిని బలాత్కారం చేయుటకు ప్రయత్నించగా అమ్మాయి తప్పించుకుని వెళ్లి నాటకం దగ్గర ఉన్న వారికి చెప్పగా వారు రాజును కట్టేలతో కొట్టినందున గాయపడిన రాజును కోస్గికి తీసుకెళ్ళి ప్రథమ చికిత్స చేయించి గ్రామంలో ఉండగా రాత్రి భోజనం చేసుకొని పడుకున్నారు. తేదీ:23.4.2022 ఉదయం 6 గంటలకు చనిపోయినాడు అనే ఫిర్యాదు పై అప్పటి కోస్గి ఎస్సై జగదీశ్వర్ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా అప్పటి సిఐ జనార్ధన్ తదుపరి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి నేరస్తులపై కోర్టులో చార్జ్ సీటు వేయగా ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ 15 మందిని సాక్షులను విచా రించి వాదనలు వినిపించారు. ప్రస్తుత కోస్గి ఎస్ఐ, సీఐ సోమనర్సయ్య ఆదేశాల మేరకు.. ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ కోర్టు డ్యూటీ ఆఫీసర్ విజయ్ కుమార్ లు సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో ప్రవే శపె ట్టారు. నిందితుల పై నేర నిరూపణ అయినందున జిల్లా ప్రధాన న్యాయ మూర్తి నేరస్తులకు శిక్ష ఖరారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ నిందితులకు శిక్ష పడడంలో బాగా పని చేసిన పోలీస్ అధికారులను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను పబ్లిక్ ప్రాసి క్యూటర్ లను అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

అమరుని కుటుంబాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గోపాల్



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ మృతి చెందిన నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామానికి చెందిన గౌస్ మియా కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గోపాల్ , గౌస్ మియా కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కి బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంతం లో ప్రాణా లర్పించిన గౌస్ మియా కుటుంబాన్ని ఆదుకోవాలని గత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఉద్యమంలో మృతి చెందిన గౌస్ మియా కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన మాది రిగా ప్రస్తుత ప్రభుత్వం అమరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహయం ఇంట్లో ఒకరికీ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే స్పం దిస్తూ తప్పక న్యాయం చేద్దామని హామీ ఇచ్చారని తెలిపారు.

పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

- డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్



నవ తెలంగాణ - ఊట్కూర్

పిల్లలను పనిలో పెట్టుకోవద్దని, పెట్టుకుంటే శిక్ష తప్పదని డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పగిడిమరి గ్రామంలోని రైతు భవనంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా బాలల రక్షణ విభాగం వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను పనిలో పెట్టుకున్న వారికి శిక్ష కాలపరిమితి, నష్ట పరిమితి గురించి వివరించి, అలాగే లేబర్ డిపార్ట్మెంట్ కల్పించు సదుపాయాలు అలాగే అవకా శాలను అందరూ ఉపయోగి ంచుకోవాలని సూచించారు . అనంతరండిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ తిరుపతయ్య మాట్లాడుతూ బాలల రక్షణ సంరక్షణ కోసం డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఎల్లవేళలా పనిచేస్తుందని పిల్లలకు ఏ సమస్య ఉన్నా మా ముందుకు తీసుకురావాలని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని పిల్లలను ఎవరు పనిలో నియమించుకోకూడదని, నియమించుకున్నట్టు తెలిస్తే వారు శిక్షకు అర్హులన్నారు. అనాధలు అయిన బాలలను పోషించలేని పరిస్థితి ఉంటే వారిని స్వచ్ఛందంగా మాకు అప్ప చెప్పితే అన్ని రకాలుగా అర్హత ఉన్న పిల్లలు లేని తల్లి దండ్రులకు చట్ట ప్రకారంగా దత్తత ఇస్తారని, అలాగే పిల్లలు లే ని తల్లి దండ్రులకు దత్తత నియమాలను అనుసరించి చట్ట ప్రకారంగా బిడ్డను దత్తత తీసుకోవడంలో సహాయం చేస్తామన్నారు. ఆర్థికంగా ఇబ్బందులతో బాధపడుతూ చదువు కొనసాగిస్తున్నా అనాథ పిల్లలకు స్పాన్సర్షిప్ కింద నిబంధనలు అనుసరించి నెలకు రూ.4000 ఆర్థిక సాయం వెసులుబాటు ఉందన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నర్సింహులు మాట్లాడుతూ బాలలకు సంబంధించిన హక్కుల గురించి చెప్తూ, బాలల హక్కులు వారు పూర్తిగా వినియోగించుకునేలా చేయాలని సూచించారు. బాల్య వివాహాలు,బల కార్మికుల తదితర కారణాల వల్ల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని, అటువంటి వారి గురించి తమకు సమాచారం అందిస్తే మేము వారు చదువు కొనసాగేలా చూస్తామన్నారు. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలు, 21సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేయరాదన్నారు, అలా చేస్తే అది బాల్య వివాహము కింద పరిగణించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటారని,కేసు నమోదు చేస్తారన్నారు .బాల్య వివాహాలు అరికట్టడం మన అందరి బాధ్యత అని అన్నారు .అలాగే 1098 అనేది 24 గంటలు పని చేస్తుంది అని,18 సంవత్సరాల లోపు బాలలు 1098 చిల్డ్రన్ లైన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 1098 పని చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు .

విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణికరెడ్డి

నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ నియోజక వర్గంలోని ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందించేందుకు మొదటి ప్రాధాన్యత అని నారాయ ణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం లాల్ మసీద్‌లలో ఎమ్మెల్యే విద్యార్థిని విద్యార్థులకు టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూని ఫామ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు నోట్ బుక్స్, టెక్స్ బుక్స్ లతో పాటు రెండు జతల యూని ఫామ్స్ అందజేస్తూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలోని అన్ని పాఠశాలకు ప్రత్యేక నిధులు కేటాయించరన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.ప్రభుత్వపాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు సమాకురుస్తామన్నారు.పాఠశాలల్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ప్రవేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు కౌన్సిలర్ ఎండి సలీం, కౌన్సిలర్లు మహేష్, శిరీష చెన్నారెడ్డి,అమీరుద్దీన్, సరిత



సతీష్ గౌడ్, డీఈవో అబ్దుల్ ఘని, మున్సిపల్ కమిషనర్ సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వేణుగోపాల్, మనోహర్ ప్రసాద్ గౌడ్, వకీల్ సంతోష్, జొన్నల సుభాష్, మహమూద్ ఖురేషి, వెంకుగౌడ్, పిఏ సిఎస్ డైరెక్టర్ మల్లేష్, ఎరుకలి వెంకటయ్య, మనోజ్, పవన పాల్గొన్నారు.

మరికల్‌లో బడిబాట ..

నవ తెలంగాణ - మరికల్

మరికల్ బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాటా డుతూ ప్రైవేటు బడులకంటే, ప్రభుత్వ బడిలో విద్యార్థుల సంఖ్య పెంచాలని డీఈవో లకు, ఎంఈఓలకు, ఉపాధ్యా యులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ,పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ,ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం హార్ట్ బీట్ డ్యాన్స్ స్టూడియోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మనోరంజని, ఎంపీడీవో పావని, స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినిలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీపీ శ్రీకాళ , జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ, ఎంపీటీసీ సీమ గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్, మండల యూత్ అధ్యక్షులు కాటే కొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, బి వీరన్న, గొల్ల కృష్ణయ్య, రామకృష్టారెడ్డి, జె మల్లయ్య ,ఎల్ రాములు, రామకృష్ణ, పెంట మీద సత్తయ్య, పి రఘు, టైసన్ రఘు, నరహరి, జనార్ధన్, సత్యనారాయణ, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విద్యాభివృద్ధికి కృషి : ఎంపీడీఓ

నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుల నిమిత్తం పాఠ్యపుస్తకాలు (దుస్తులు) యూనిఫాంలో పంపిణీ చేస్తూ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ఎంపీడీవో ధనంజయ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు పుస్తకాలు (దుస్తులు) యూనిఫామ్ పంపిణీ చేశారు మండల పరిధిలోని చిన్న పొర్ల నిల్ గుర్తి లక్ష్మీ పల్లి గ్రామంలో ఎంపీడీవో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ఉన్నత స్థానాలు ఉన్న ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే అని జ్ఞానాన్ని అభివృద్ధి చేసి సమాజాభివృద్ధికి భావి భారత పౌరులను తయారు చేసేవి ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు వసతులు కల్పిస్తుందన్నారు . ప్రైవేట్ పాఠశాలల హంగులు అరబాటలు చూసి ఆకర్షి తులై విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించారాదని అన్నారు. మండలంలోని మల్లేపల్లి



ఊట్కూర్ తదితర గ్రామాలలో పాఠశాల ఉపాధ్యా యుల బృందం విద్యార్థులకు పుస్తకాలు యూని ఫామ్ (దుస్తులు) పంపిణీ చేశారు. ఆయా కార్యక్ర మాలలో ఏపీఎం నిర్మల ఎంపీ ఓ రాజు ఆయా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప లక్ష్మారెడ్డి జగ దీష్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సురేష్ ఉపాధ్యాయుల బృందం కృష్ణ వసుంధర స్రవంతి ఆదం అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు అంగన్వాడీ టీచర్స్ పంచాయత్ కార్యదర్శి శ్రీకాంత్ లోకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి. మల్లేపల్లి అశోక్ . అర్పత్ .శ్రీనివాస్‌తో పాటు విద్యా ర్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ - నారాయణపేట

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలంలోని జాజాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఆర్డిఏ అడిషనల్ డైరెక్టర్ అంజయ్య, డీపీఎం జయన్న, ఏపీఎం గోపాల్, ఎంపీటీసీ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు బిజి కనకప్ప చేతుల మీదుగా దుస్తులు, నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు సక్రమంగా వచ్చి చదువుకొని పాఠశాలకు , గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఎంపీటీసీ ప్రభాకర్ మా ట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించినచో భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజి నీర్లు, కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ కనకప్ప, శోభారాణి, విజయ్ కుమార్, హెచ్. భాను ప్రకాష్, లక్ష్మణ్, మధుసూదన్ రావు, శిరీష, నిర్మల, సురేఖ, మాణిక్యప్ప, ఆశప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణ్ గౌడ్, కురుమయ్య విశ్వనాథ్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు బాలామణి, మణెమ్మ, వీఆర్వో సుమలత రెడ్డి, మహిళా సంఘ సభ్యులు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్, వెంకటేష్ రాజేశ్వరి, టైలర్స్ ఆసియా బేగం, సలీమా బేగం, పాల్గొన్నారు.

బ్రైట్ స్టార్స్ గ్రామర్ స్కూల్‌ప్రారంభం



మక్తల్ : మక్తల్‌లో బుధవారం అల్ రసూల్ ఎడ్యుకే షనల్ వెల్ఫేర్ సొసైటీ నూతన వారి బ్రైట్ స్టార్స్ గ్రామర్ స్కూ ల్‌ను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారిం భించారు. ఎమ్మె ల్యే యాజమాన్యం కరెస్పాండంట్ బిలాల్ ఉర్ రెహమాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు మక్తల్ పట్టణంలోఆధునికంగా పాఠశాల ప్రారింభించడం సంతోషమని, గుణాత్మక విద్య అందించాలని ఎమ్మెల్యే కోరారు. కరెస్పాండంట్ బిలాల్ ఉర్ రహ్మాన్ రాయిచూరి మాట్లాడుతూ మా పాఠశాలలో ఇంగ్లీషు మీడియం విద్య తో పాటు కంప్యూటర్ విద్య, ప్లే-వే పద్ధతి ద్వారా పిల్లలకు జ్ఞానాన్ని అందించడానికి చాలా ప్రజాదరణ పొందిన విధానం అని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఖతీజా తల్లితండ్రులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మక్తల్ కేంద్రం లో కొత్త విద్య విదానం తో పాటు అన్ని వసతులు కల్పిస్తూ అనుభవజ్ఞులు కలిగినా ఉపాధ్యాయుల చేత గుణాత్మక విద్య అందిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం హబీబ్ ఉర్ రహ్మాన్ రాయిచూరి ,ఖలీల్ ఉర్ రహ్మాన్ రాయిచూరి , ఫజల్ ఉర్ రహ్మాన్ రాయిచూరి , షఫీ ఉర్ రహ్మాన్ రాయిచూరి ,ఈ కార్యక్రమంలో అన్వార్ హుసైన్ కౌన్సర్, కోళ్ల వెంకటేష్ ,రహీమ్ పటేల్, శాలం బస్రవి ,,అడ్వైజర్ డాక్టర్ బషీర్ అహ్మద్ ,ప్రిన్సిపాల్ ఖమర్ జహాన్ ,వైస్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ రఫీ ఖాజీ షుజాఉద్దీన్ రహ్మాని ,మొహమ్మద్ ఇసాక్ , అబ్దుల్ రహీం రైచిరి బాబా రాయి చూరి ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు పాల్గొన్నారు .

సైబర్ నేరాలపై అవగాహన

మక్తల్ : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. సైబర్ నేరాలపై మక్తల్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల స్కూల్, కళాశాల విద్యార్థులకు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా - మక్తల్ ఎస్ఐ సౌభాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరానికి గురైతే 1930 గుర్తుకు రావాలి.హెూటల్ రూమ్స్, టెంపుల్ టికెట్స్ , ట్రైన్ టికెట్స్ బుకింగ్స్ కోసం ఆన్లైన్లో సెర్చ్ చేస్తున్నారా?,జాగ్రత్త సైబర్ మోసగాళ్లు గూగుల్ యాడ్స్ కొనుగోలు చేసి నకిలీ నెంబర్లు పోస్ట్ చేస్తున్నారన్నారు. సైబర్ మోసగాళ్లు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానికి డబ్బులు పంపించమంటారు వాళ్ళు చెప్పింది నమ్మి క్యూఆర్ కోడ్ కు స్కాన్ చేసి డబ్బులు పంపించకండి అది సైబర్ నేరగాళ్ల పని అని గుర్తుంచుకోవాలన్నారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలని, ఫోన్ కాల్ లో మీ బ్యాంక్ వివరాలు అడిగినా లేదా ఏదైనా యాప్ ఇన్స్టాల్ చేయమని చెప్పినా వాళ్ళు సైబర్ మోసగాళ్లని గుర్తించాలన్నారు. మీకు తెలియని వ్యక్తులు కాల్ చేసి కానీ మీ ఫోన్ లో లింకు ద్వారా కానీ మీ బ్యాంకు ఖాతా వివరాల గురించి అడిగితే వాళ్ళు ఆన్లైన్ మోసగాళ్లని గుర్తించాలన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే 1930, గుర్తుకు రావాలి వెంటనే 1930 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కాంగ్రెస్ పెద్దపీట

- నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి రూ.16కోట్లు
- నర్వ మండలంలో కోటి 40లక్షలతో మరమ్మతుల పనులు
- నర్వకు జూనియర్ కళాశాల, మహాత్మా జ్యోతోబాపులే పాఠశాలలు
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - నర్వ

తనతో సహా ప్రముఖ ప్రజాప్రతినిధులు, ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు,రాజకీయ నాయకులు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారేనని మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు.నర్వ మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల తో పాటు పాతర్ చెడ్ లో నిర్వహించిన విద్యా సంవత్సరం ప్రారంభ దినోత్సవం మరియు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ విద్యార్థులు రావడం లేదని పాఠశాలలను మూసివేసే పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదని, మౌలిక వసతులపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్లే ఆ పరిస్థితి తలెత్తిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కానీ సింగిల్ టీచర్ పాఠశాలలను మూసేయొద్దని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రతీ గ్రామం,ప్రతీ తండాకు విద్యను అందించేలా ప్రభుత్వం ముందుకె ళుతుందని స్పష్టం చేశారు.శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మించేందుకు నియోజక వర్గానికి రూ.16 కోట్లతో పనులు ప్రారంభించి పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను మండల, గ్రామ ప్రజలకు,తల్లిదండ్రులకు వివరిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లా డుతూ నాణ్యమైన విద్యను అందిస్తుం దన్నారు. ఇట్టి మొ త్తాన్ని భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నత చదువులకు ఉపయోగిం చుకోవాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటు గా అన్ని వసతులతో 100శాతం క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో, ఇంగ్లీషు మాధ్యమంలో బోధిన అందించటంతో పాటు,ఉచిత యూనిఫార్మ్, ఉచిత పుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. విద్యార్థులకు ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం మన ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్క రూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి బలోపేతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న సౌకర్యాలను తెలియ జేసుకుంటూ ప్రైవేటు ధీటుగా కరపత్రాలను ముద్రించి ప్రచారం చేస్తున్న పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మల్లేష్, వారి ఉపాధ్యాయ బృందాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత పాఠ్యపుస్తకాలను,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కుట్టబడిన ఉచిత దుస్తులను ఆయన స్వయంగా విద్యార్థులకు అందజేశారు. నియోజక వర్గంలో ప్రభుత్వ బడుల బలోపేతం కోసం 16 కోట్ల రూపాయలు చేయడం జరిగిందన్నారు. అలాగే నర్వ మండలము లో కోటి 40 లక్షల రూపాయలతో ప్రభుత్వ బడుల మరమ్మత్తుల పనులను పూర్తి చేయ డం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్, చాకలి ఐలమ్మల సాక్షిగా నర్వ మండల కేంద్రానికి కాలేజీ నిర్మాణానికి, ప్లే గ్రౌండ్ కోసం 5.20,గుంటలు, గురుకుల పాఠశాల కోసం 7.20 గంటల భూమికి సంబంధించిన ప్రొసీ డింగ్స్ అధికారులకు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎం.ఇ.ఓ.వెంకటయ్య మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేయ టంతో పాటు గుణాత్మక విద్యను అందిస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ పిల్ల లను ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు. అంతకు ముందు నర్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు మల్లేష్ మా ట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీష్ అంటే ఉన్న భయాన్ని పోగొట్టడానికి జాలి ఫోనిక్స్ విధానం ద్వారా సులభ తరమైన పద్ధతులలో ఇంగ్లీష్ ను బోధిస్తున్నా మన్నారు. విద్యార్థుల శారీరక,మానసిక వికాసానికి తోడ్పడే ఆటలతో పాటు,ఆట, పాటలతో కూడిన కృత్యాధార బోధన చేస్తున్నామన్నారు. నర్వ మండ లానికి మంజూరు అయినటువంటి జూనియర్ కళా శాలను ఈ విద్యా సంవత్సరం 2024-25 కి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు. కాలేజీ ప్రారంభానికి నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అదనపు గదులను కేటాయించేందుకు ప్రధాన ఉపాధ్యాయులు సుముఖత చూపడంతో ఇదే విద్యా సంవత్సరం కళాశాలను ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు పూర్తి ప్రయత్నం చేసి ప్రారంభిస్తామన్నారు. దాదాపు 100 మంది విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు గుర్తిం చాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచి ంచారు. అనతి కాలంలోనే మండలానికి గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీ, విద్యార్థులకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించి మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్, జిల్లా, మండల నాయకులు లక్ష్మణ గౌడ్, ఎం రవీందర్ రెడ్డి,పి హన్మంతు రెడ్డి, డీజ కృష్ణ రెడ్డి, ఎంపీటీసీ నీరజ్, సుధాకర్ రెడ్డి, ఎస్ వివేకవర్ధన్ రెడ్డి శరణప్ప తోపాటు నాయకులు, యువకులు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను మండల నాయకులు, అధికారులు, పాఠశాల సిబ్బంది శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాధికారి యం. వెంకటయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ



నవ తెలంగాణ- జోగులాంబ గద్వాల

గద్వాల మండలంలోని వివిధ గ్రామాల్లో టాస్క్‌ఫోర్స్ టీం బుధవారం విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జనార్ధన్ మాట్లాడుతూ విత్తన డీలర్లు విత్తనాలను రైతులకు ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని, విత్తనాలు స్టాక్ బోర్డుపై రాసి ఉంచాలని పేర్కొన్నారు. విత్తనాలు అధిక రేట్లకు అమ్మితే సీడ్ యాక్ట్ ప్రకారం.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి శ్రీలత, ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐని అని చెప్పి బంక్ యజమానికి టోకరా ..

- రూ. 80వేలు కాజేసిన సైబర్ నేరగాడు

నవతెలంగాణ - ధరూర్

గోపి ఫోన్ కాల్‌ను నమ్మి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ఘటన ధరూరు మండల కేంద్రంలో చోటుచే సుకుంది. పోలీసుల కథనం మేరకు.. జాంపల్లికి చెందిన బంక్ యజమాని గోపికి ఈ నెల 6న సాయంత్రం ఓ ఫోన్ కాల్ వచ్చి ంది. అవతలి వ్యక్తి ధరూరు ఏఎస్ఐని అని.. తమ ఎస్ఐ కుమార్తె ఆరోగ్యం బాగో లేదని గోపీకి తెలిపాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఉందని వివరించాడు. తాను క్యాష్ ఇస్తానని, తనకు రూ.80వేలు గూగుల్ పే చేయాలని గోపిని కోరాడు. తనూ బంక్‌లో లేనని.. తమ మేనేజర్కు ఫోన్ చేయాలని చెప్పాడు. దీంతో సదరు మోసగాడు మేనేజర్‌కు కాల్ చేసి రూ. 80వేలు గూగుల్ పే చేయించుకున్నాడు. డబ్బుల విష యమై పోలీసులను అడుగగా.. తామేమి అలాంటి కాల్ చేయలేదని చెప్పడంతో తాము సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయమని బంక్ నిర్వాహకులు గమనించి మంగళవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

అర్హులందరికీ..
గృహ జ్యోతి పథకాన్ని వర్తింపజేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సింగరాజు మద్దిలేటి



నవతెలంగాణ - ఉండవల్లి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ గృహ జ్యోతి పథకం కింద 200ల యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి సింగరాజు మద్దిలేటి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందజేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శి ంచారు. చిన్నచిన్న కారణాలతో పేదలను ఇబ్బంది పాలు చేయడం సరైనది కాదని విమర్శించారు. అధిక వర్షాల కారణంగా ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఉండవల్లి మండలకేంద్రంలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ , జిల్లా కార్యదర్శి ఏ. వెంకట స్వామి హాజరవుతారని పేర్కొన్నారు. మానవపాడు, ఉండవల్లి , అల్లంపూర్ మండలాల్లోని కార్యక ర్తలు , సానుభూతిపరులు , అభిమానులు పెద్ద మొత్తంలో హాజరై శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు , ఏదన్నా , మండల నాయకులు భాషపోగు వెంకటేశ్వర్లు , నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పాఠశాలకు పంపించాలి

- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్



గట్టు : విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ కోరారు. బుధవారంమండలంలోని ఇందువాసి గ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ముఖ్యంగా బడి బయట పిల్లలు5 ప్లస్ ఏజ్ పిల్లలు అడ్మిషన్ తరగతి కంప్లీట్ అయిన పిల్లలు హై స్కూల్ అడ్మిషన్ చేసుకోవాలని అన్నారు పాఠశాల మౌలిక సదుపాయాలపై కూడా ఆయన విద్యార్థి ఒక తల్లిదండ్రులకు తెలిపారు. అదేవిధంగా సమ్మర్ హాలిడేస్ 50 రోజుల తర్వాత పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో ఎంపీటీసీ భాస్కర్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భీమక్క ఉపాధ్యాయ బృందాని పుష్పగుచ్చం ఇచ్చి పాఠశాలకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భీమక్క , ఎంపీటీసీ భాస్కర్ , యూత్ మదర్స్ కమిటీ కన్వీనర్ సునీత , ఎం వీఎఫ్ కార్యకర్త నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ



గట్టు : మండలంలోని తుమ్మలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ విజయకుమార్ , జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతుడు నాయుడు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోట్‌పుస్తకాలు , దుస్తు లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు పాఠశాలకు తప్పనిసరిగా విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటేనే విద్యార్థులు విద్యావిజ్ఞానం వస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలోని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కేకేసి రాష్ట్ర నాయకులు తుమ్మలపల్లి రవి నాయుడు , మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్, చిన్నారాయుడు , జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఇమామ్ , సబ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

- రాష్ట్ర నాయకులు జక్కుల వెంకటయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి, వెంటనే రైతు భరోసా అమలు చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర నాయకులు జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సంకీర్ణ కేంద్ర ప్రభుత్వం లో ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులు అమలు చేసి అన్ని పంటలకు ధరలను చట్టబద్ధం చేయాలన్నారు. తెలంగాణలో ఆరు నెలలు గడుస్తున్నా రైతు భరోసా అమలు చేయలేదన్నారు. రూ.2లక్షల రుణమాఫీ ఈనెల 15 లోపు మాఫీ చేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలన్నారు. జూరాల కాలువ నీటిని రైతులకు సకాలంలో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఖాజా మైనుద్దీన్, సత్య రెడ్డి , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల మండలం పరమాల గ్రామ శివారు వద్ద నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద బడిబాట కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు 90 శాతానికి పైగా ఉంటేనే వాళ్ళ చదువులో రాణిస్తారన్నారు. గతేడాది 10వ తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే చివరి నుంచి రెండో స్థానంలో నిలవడానికి విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడమే ప్రధాన కారణం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభగల ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, రాత పుస్తకాలు అందజేయడమే కాక మధ్యాహ్న భోజన సౌకర్యం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎంతోమంది ఉన్నతోద్యోగాలు సాధించారని, ప్రజా ప్రతినిధులుగాను రాణిస్తున్న వాళ్ల చాలామంది ఉన్నారని చెప్పారు. ఆయా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఎన్నుకొని అవసరమైన మరమ్మత్తులు చేయించడంతో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ఈ విద్యా సంవత్సరం మొదటి రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేయాలన్న సంకల్పంతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో దుస్తులను కుట్టించినట్లు తెలిపారు. ఫలితంగా ప్రభుత్వం తరపున మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి లభించి ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించినట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రతివారం పేరెంట్స్ మీటింగ్ లు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను తెలియజేయడమే కాక, పిల్లలను పనికి పంప కుండా తప్పకుండా బడిలో చదువుకునేలా సహకరించాలని కోరాలని తెలిపారు. 14 ఏళ్లలోపు బాలబాలికలందరూ తప్పకుండా పాఠశాలలో చదువుకోనెలా చూడాలని, తల్లిదం డ్రులు వాళ్లతో పని చేయించడం చట్టరీత్య నేరం అని చెప్పారు. పిల్లలను బాగా చదివిస్తే వారి భవిష్యత్తు బాగుం టుందని, గొప్ప స్థాయిని చేరుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేశారు. బడిబాటకు సంబంధించిన కరపత్రాలను విద్యాశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కలెక్టర్‌ను సన్మానించారు. నూతనంగా నిర్మించిన పాఠశాలకు అవసరమైన వంటగది, ప్రహరీ గోడ నిర్మించాలని ఉపాధ్యాయులు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఇందిర, ఎస్ జీఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, ఎం ఈ ఓ సురేష్, సెక్టోరియల్ అధికారి హంపయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

- కలెక్టర్ బీ. ఎం. సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ సూచించారు. బుధవారం అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతి రేక దినోత్సవం సందర్భంగా తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లాలో నియమించిన టాస్క్ ఫోర్స్ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలతో పని చేయించకుండా వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు వివిధ ప్రభుత్వ ఉపాధి, సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలతో బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించినప్పటికీ ఇంకా బడి బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారందరినీ గుర్తించాలన్నారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పాన్ ఇండియా రెస్క్యూ రిహాబిలిటేషన్ కార్యక్రమాన్ని జూన్1 నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు ఈ నెల 30 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాల కార్మి కులను ఆ ఊబిలో నుంచి బయటకు తీసుకొ చ్చేందుకు కృషి చేయాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, యువత కూడా బాల కార్మిక వ్యవస్థ నిర్మూ లనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల



నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 2023లో జిల్లాలో 132 మంది బాల కార్మికులను, ఈ ఏడాది ఇప్పటిదాకా 85 మందిని గుర్తించి బడిలో చేర్పించినట్లు తెలిపారు. బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం ఎవరైనా 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే సంబంధిత యజమానులకు మూడు సంవత్సరముల వరకు జైలు శిక్ష లేదా రూ. 20 వేల నుంచి రూ.50 వేల వరకు జరిమానా లేదా రెండు విధించవచ్చని తెలిపారు. ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే 1098 చైల్డ్ లైన్ నెంబర్ కి ఫోన్ చేసి తెలుపవచ్చు అన్నారు. ప్రస్తుతం బడిబాట కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నందున ఇంటింటికి తిరిగి పిల్లలు బడిలో చదువుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ముద్రించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీ.డబ్ల్యు. ఓ. సుధారాణి, డీ.ఎం.హెచ్. ఓ. డాక్టర్. శశికళ, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటరమణ, సీ. డబ్ల్యూ.సీ. చైర్మన్ సహదేవుడు, డీ. సీ. పీ. ఓ. నరసింహా, సెక్టోరియల్ అధికారిని ఎస్తేరు రాణి, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ..

గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో అంతర్జాతీయ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. బాలల హక్కుల పరిరక్షణ వేదిక కో కన్వీనర్ తిమ్మప్ప పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ సందర్భంగా మన గ్రామంలో 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలు బడిలోనే ఉండాలని అన్నారు. గ్రామంలో బడి బయటి పిల్లలను బడిలో చేర్పించి బాల కార్మికులు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎంబీ అఫ్ ఫౌండేషన్ వాలంటరీ నరసన్న తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పండుగ సాయన్న విగ్రహా ఆవిష్కరణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని జిల్లెడబండ గ్రామంలో బుధవారం పండుగోళ్ల సాయన్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో మొట్టమొదటిసారి జిల్లెడ బండ గ్రామంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. బుధవారం గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని తెలిపారు. తెలుగు పండుగ సాయన్న భారత స్వాతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగు బాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడని అన్నారు. పండుగ సాయన్న 1860 నుంచి 1900 వరకు జీవించి ఉండవచ్చునని, 35-38 ఏళ్ల వయసులో జీవించారని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి విగ్రహ ప్రతిష్టకు తోడ్పడ్డారని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి కూడా




ప్రతి ఒక్కరూ కూడా కలిసిమెలిసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి , మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యమ్మ గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, గద్వాల మండలం పార్టీ అధ్యక్షులు రాముడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మద్దిలేటి, శ్రీరాములు, నాయకులు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడికి ఘన నివాళి

గట్టు : మండలంలోని బల్గేర గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కీ.శే గట్టు భీముడు 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించి ఆయన ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి, తమ్ముడు మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి లు బాసు శ్యామల, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు,కౌన్సిలర్ మురళి , మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మండలం సర్పంచల సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ నాయకులు భీమ్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గట్టు భీముడికి నివాళులర్పించిన గొంగళ్ళ రంజిత్ కుమార్..

గట్టు మండలం నడిగడ్డలో గద్వాల కోటపై



మొట్టమొదటిసారిగా బహుజన జెండాను ఎగరవేసిన బహుజన ముద్దుబిడ్డ, వాల్మీకి కులంలో పుట్టి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని గద్వాల నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన బహుజన బిడ్డ గట్టు భీముడు అని బుధవారం బల్గేర లో జరిగిన 5 వర్ధంతి సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు గట్టు మండల నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బలరాం నాయుడు నాయకులు వెంకట్రాములు, రంగస్వామి,వాసు, బత్తలయ్య,శివన్న, ఆంజనేయులు,భీమన్ గౌడ్, యేసు, మీసాల జ్ఞానేశ్వర్, మీసాల వీరన్న, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ..
దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీజీఈటీ-2024 నోటిఫికేషన్ విడుదలైందనీ, ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 17 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులతో పాటు డిగ్రీ తృతీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. గద్వాల పీజీ సెంటర్లో ఎం.ఏ తెలుగు, ఎం.ఏ ఇంగ్లీష్, ఎం.కామ్ కామర్స్, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంబీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఎంబీఏ కోర్స్‌లో ప్రవేశానికై ఐసెట్ 2024 అర్హత సాధించాలని తెలిపారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి..
దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం యందు 1-5 వ తరగతి వరకు బ్యాక్ లాగ్ ఖాళీలు ఇంగ్లీష్ మీడియం సీబీఎస్ఈ సిలబస్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి కె. నాగార్జున రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ (రీజియన్) నందు మినీ గురుకులం జడ్చర్ల, మినీ గురుకులం గండీడ్, మినీ గురుకులం బిజినేపల్లి, మినీ గురుకులం లింగాల, మినీ గురుకులం అమరాబాద్ ఉన్నాయని, గిరిజన విద్యార్థినులకు మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తులు నేరుగా ఏ మండలములోని విద్యార్థినులు ఆ మండలములోని పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, మండలం విద్యార్థినులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, మండలమునకు సంబంధించిన విద్యార్థినులు లేనిచో ఇతర మండలంవారికి అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. లాటరీ పద్ధతిన ఎంపిక జరుగుతుందని ఎంపికైన విద్యార్థినులకు ఉచిత వసతి, భోజనం ,నోటు పుస్తకాలు, బెడ్స్, దుస్తులు తదితర సౌకర్యాలు కల్పించబడునని తెలిపారు. దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేది ఈ నెల 20న లాటరీ తీయబడు తేది 23 కౌన్సిలింగ్ 30న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలల్లో ఖాళీలు ..

1.మినీ గురుకులం జడ్చర్ల 1వ తరగతిలో 30, 2వ తరగతి రెండు, 3వ తరగతి-0 - 4వ తరగతి-0, 5వ తరగతి-0, మొత్తం-39

మినీ గురుకులం గండీడ్ లో - 1వ తరగతి- 30, 2వ తరగతి-10, 3వ తరగతి-1, 4వ తరగతి-0, 5వ తరగతి- 16, మొత్తం-57, మినీ గురుకులం బిజినేపల్లి లో 1వ తరగతి- 30, 2వ తరగతి- 5, 3వ తరగతి-0, 4వ తరగతి- 0 , 5వ తరగతి-2, మొత్తం-37 కాగా మినీ గురుకులం లింగాలలో - 1వ తరగతి-30, 2వ తరగతి- 12, 3వ తరగతి- 4, 4వ తరగతి-0, 5వ తరగతి-9, మొత్తం-55 మినీ గురుకులం అమ్రాబాద్ లో - 1వ తరగతి-30, 2వ తరగతి-7, 3వ తరగతి-0, 4వ తరగతి-0, 5వ తరగతి- 10, మొత్తం- 47 గలవని తెలిపారు. వివరాలకు జడ్చర్ల సెల్ నెం: 9491030260, బిజినేపల్లి- 94910302633, లింగాల- 9014987924, గండీడ్- 7893197695, అమ్రాబాద్ -9491030261పాటశాలలను సంప్రదించాలని తెలిపారు.

పుస్తకాల పంపిణీ

- మండల విద్యాధికారి శివప్రసాద్



నవతెలంగాణ - ఉండవల్లి

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ కొనసాగిస్తున్నట్లు మండల విద్యాధికారి శివప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల రిసోర్స్ కేంద్రంలో వచ్చిన పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల పునర్ ప్రారంభం సందర్భంగా ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు అందించాలని ఉద్దేశంతో ప్రారంభం రోజే పుస్తకాలు పాఠశాలలకు చేరవేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సన్ ఉపాధ్యాయులు భాష మమ్మద్ భాష, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గట్టు : మండలంలోని, మాచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వడ్ల జయ నరసింహులు భార్య రెండు రోజుల క్రితం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించారు . ఆమె వెంబడి జోగులాంబ గద్వాల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, వరలక్ష్మి వెంకట స్వామి గౌడ్ కుర్వ బజారి, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

